1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం 04 జూన్ 2024 www.navatelangana.com

కేజీబీవీలో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వర్గల్



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకై అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ రజిత తెలిపారు. వర్గల్ మండల కేంద్రంలో కేజీబీవీలో 6 వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 25 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఐదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు సంబంధిత సర్టిఫికెట్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉన్నతమైన ప్రమాణాలతో విద్యాబోధన, వసతి ఏర్పాట్లు అందుబాటులో ఉంటాయని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎర్రరాములో దొంగల బీభత్సం

- 8 ఇండ్లలో చోరీ
- 10 తులాల బంగారం, వెండి ఆభరణాలు, నగదు అపహరణ
- కేసు నమోదు

నవతెలంగాణ-జోగిపేట : సంగారెడ్డి జిల్లా అందోల్ మండల పరిధిలోని ఎర్రా రము గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు బీభత్సం సృష్టించారు. తాళాలు వేసి ఉన్న ఎనిమిది ఇండ్ల లో చోరీకి పాల్పడ్డారు. సుమారుగా 10 తులాల బంగారం, వెండి, నగదును దోచుకెళ్ళారు. గ్రామానికి చెందిన బోయిని పెంటయ్య తన ఇంటికి తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్లడంతో.. ఇదే అదునుగా చూసిన దొం గలు తాళాలు పగలగొట్టి ఐదున్నర తులాల బంగారం, 20 తులాల వెండి అపహరించుకొని వెళ్లారు. వడ్ల పారిజాతం ఇంట్లో నాలుగు తులాల బంగారం ఎత్తుకెళ్లారు. శివచందర్ ఇంట్లో ప్రవేశిం చి రూ.25వేలు నగదును దోచుకెళ్లారు. వారి తోపాటు మరో ఐదుగురు ఇళ్లలో చోరీకి పాల్పడి దోపిడీ చేశా రు. ఈ విషయాన్ని జోగిపేట పోలీసులకు అందించ డంతో.. ఎస్సై అరుణ్ కుమార్‌గౌడ్ తన సిబ్బందితో వెళ్లి దొంగతనం జరిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని సీట్లు మావే..

- పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-జహీరాబాద్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని సీట్లల్లో గెలుపు తమదేనని మంత్రి దామోదర్ రాజనర్సింహ ధీమా వ్యక్తం చేశారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగిపో యారన్నారు. జహీరాబాద్ పట్టణంలో సన్రోహి వైద్యశాలను సోమవారం ప్రారంభించి.. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీల న్నింటిని నెరవేరుస్తున్నందు వల్లే ప్రజలు అన్ని ఎన్నికల్లో తమనే గెలిపిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అన్ని సీట్లల్లో గెలుపు తమదేనన్నారు. జహీరాబాద్ లాంటి మారుమూల ప్రాంతంలో 52 బెడ్ల ప్రయివేటు కార్పొరేట్ వైద్యశాలను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయన్నారు. యాజమాన్యం చెప్పినదిరిగానే సామాన్య ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా చార్జీలను తీసుకోవాలని సూచిం చారు. సేవా దృక్పథంతో ఎవరు ముందుకు వచ్చిన తాము అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా



ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ రవీందర్ పాటిల్, గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ శైలజ రవీంద్ర పాటిల్, డాక్టర్ సంజీవ్ కుమార్ మనల్ని, వైద్యశాల మేనేజర్ మహ మ్మద్ నసీర్, ఫిలిం కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షెట్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మహంకాల్ సుభాష్ గుప్తా, ప్రభుత్వ వైద్యశాల ఆర్‌ఎమ్ఓ డాక్టర్ నాగరాజ్ పటేల్, నాయకులు మహమ్మద్ ఖాజా, జేజే జావీద్, అర్షద్ పటేల్, మహమ్మద్ జహంగీర్, రాములు నేత, మోతిరామ్, యూనివర్స్, సయ్యద్ మసూద్ హుస్సేన్, మోయీస్ తదితరులు పాల్గొన్నారు.

గీతం అధ్యాపకుడికి 'ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్ ది ఇయర్-2024' అవార్డు

నవతెలంగాణ-పటాన్‌చెరు



హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎండీ.అక్తర్‌ఖాన్‌ని న్యూఢిల్లీలోని ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ (ఎంఎస్ఎంఈ సంస్థ) ప్రతిష్టాత్మకమైన 'ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్ ది ఇయర్-2024 అవార్డు'తో సత్కరించింది. ఈ విషయాన్ని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి. హిమబిందు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ గుర్తింపు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ రంగంలో డాక్టర్ ఖాన్ వినూత్న పరిశోధనకు నిదర్శనమన్నారు. ముఖ్యం గా డ్రోన్లు, మానవ రహిత వైమానిక వాహనాల (యూఏవీ) కోసం శబ్దం లేని ప్రొపెల్లర్లు, ఫ్లెక్సిబుల్ ఏరో-వింగ్ నిర్మాణాలను అభివృద్ధి చేయడంలో ఆయన అద్భుత పనితీరును గుర్తించి ఇచ్చినట్టు తెలిపారు. అక్తర్‌ఖాన్ రూపొందించిన ప్రత్యేకమైన డిజైన్ డ్రోన్ ప్రొపెల్లర్ శబ్దాన్ని గణనీయంగా తగ్గించి, డ్రోన్ల ఏరో డైనమిక్ పనితీరును మెరుగుపరచినట్టు వివరించారు. ప్రతిష్టాత్మక అవార్డును పొందిన అక్తర్ ఖాన్ ను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రాను శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్. ఎస్.సీతారామయ్య తదితరులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

జిన్నారంలో విద్యుత్ అంతరాయంతో అవస్థలు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో ఆదివారం రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చీకటి పడ్డాక వర్షం, రాత్రి వేళల్లో కరెంటు సరఫరా లేకపోవడంతో నానా అవస్థలు పడ్డట్టు ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన నాలుగైదు రోజులుగా భరించలేని ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుంటే.. ఆదివారం రాత్రి కరెంట్ పోవడంతో ఆ ఇబ్బంది మరింత తీవ్రమైంది. చిన్న పిల్లలు, వృద్ధులు మరింత ఇబ్బందికి గురయ్యారన్నారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో విద్యుత్ అధికార యంత్రాంగం ముందస్తు వ్యూహంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలంటూ పలువురు వినియోగదారులు సూచిస్తున్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్స్ పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. చావునోట్లో తలబెటి బరిగిసి నిలబ డి కేసిఆర్ రాష్ట్రాన్ని సాధించారున్నారు. కేసీఆర్ పాలనలో ప్రపంచం తెలంగాణ వైపు చూసే విధంగా పాలన కొన సాగిందన్నారు. కేసీఆర్ పాలనలో కరెంట్ కష్టాలు లేవు.. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ కష్టాలు వచ్చాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లేదంటే ప్రజలు ఇప్పటికీ నమ్మలేకపోతున్నా రన్నారు. ప్రజలు మళ్లీ కేసిఆర్ పాలన కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు మందుల వరల క్ష్మి, సరళపుల్లారెడ్డి, బీక్షపతి, మనోహర్ గౌడ్,శివరాజ్ పాటి ల్, కొండల్ రెడ్డి, ఎంఏ హకీం, బుచ్చిరెడ్డి, నరహరిరెడ్డి, మనోహర్ గౌడ్, చక్రపాణి, మధుసూదన్‌రెడ్డి, విఠల్, ప్రభా కర్, నాగరాజుగౌడ్, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్ వద్ద మూడంచెల భద్రత

- జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్ (గీతం యునివర్సిటీ) వద్ద జిల్లా పోలీసులు, కేంద్ర బలగాలు మొత్తం 750 మంది పోలీసులతో మూడంచెల విధానంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, భద్రతాపరమైన అంశా లను పరిశీలిస్తూ, కౌంటింగ్ బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు వచ్చే వారికి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పార్కింగ్ ఏరియాలలో వాహనాలను పార్కింగ్ చేసే విధంగా చూడాలన్నారు. మొబైల్ ఫోన్లు, అగ్గిపెట్టెలు, బాణాసంచా, లైటర్లవంటి నిషేధిత పేలుడు పదార్థాలు కౌంటింగ్ కేంద్రాల వద్దకు తీసుకొని రాకుండా చూడాలన్నారు. కౌంటింగ్ కేంద్రా ల లోపల, బయట పరిసరాలు అన్ని సీసీ కెమెరాల నిఘా నేత్రంలో ఉంటాయన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలా ంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రతపరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సంఘ విద్రోహ శక్తులెవరైన కౌంటింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగిం చాలని చూసినట్లయితే చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటా యన్నారు. సోమవారం సా.6 గంటల నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ అని, కౌంటింగ్ సెంటర్ వద్ద, జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల ఎలో ఉంటుందన్నారు. నలుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గుంపులు గుంపులుగా తిరగొద్దని, పార్టీ జెండాలు, పార్టీ కండువాలు ధరించొద్దని, పార్టీ గుర్తులు, ప్లకార్డ్స్ ప్రదర్శించొద్దని,



మైకులు, లౌడ్ స్పీకర్లు, ధర్నాలు, రాస్తా రోకోలు, ఊరేగింపులకు, అనుమతి లేదన్నారు.ఎన్నికల కౌటింగ్ పక్రియ ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతీ ఒక్కరు పోలీస్ వారికి సహకరిం చా లన్నారు. ఎంపీ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, ఎన్నికల ప్ర వర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని, రిట ర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డులను కలిగి ఉన్న వారిని మాత్రమే కౌంటీగ్ కేంద్రలోకి అనుమతిస్తారన్నారు.

నర్సింలు హత్యకు కారకులందరినీ అరెస్టు చేయాలి

- లేని యెడల పోరాటం ఉధృతం చేస్తాం
- కేవీపీఎస్ రాష్ట ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- దళిత సామాజిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలం బడంపేట గ్రామానికి చెందిన బేగరి నర్సింలు మృతికి కారణమైన.. అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారులందరినీ వెంటనే అరెస్టు చేయాలని.. నర్సింలు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ సోమవారం జహీరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో దళిత సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి బాల్రాజ్ లు మాట్లాడుతూ.. రోజురోజుకు దళితులపై వివక్ష దాడులు పెరిగిపోతున్నాయన్నారు. కొడుకు అగ్రకుల అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడనే నెపంతో బేగరి నర్సింలును కొట్టి చంపారన్నారు. ఇది ముమ్మాటికీ కుల దురహంకార హత్యే అన్నారు. మృతికి కారణమైన తొమ్మిదిమంది పేర్లను కుటుంబ సభ్యులు రాత పూర్వకంగా ఇస్తే ముగ్గురి పేర్లు మాత్రమే ఎఫ్ఐఆర్‌లో చేర్చి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారని.. మిగిలిన ఆరుగురిని ఎందుకు అరెస్టు చేయలేదో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. కొంతమంది నిందితులకు కొమ్ము కాసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దళితులకు ఉన్న రక్షణ చట్టాలు పెత్తందారులకు చుట్టాలుగా మారుతున్నాయ న్నారు. మిగతా వారిని అరెస్టు చేసి చిత్తశుద్ధి ప్రజల్లో నమ్మ కాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కేసును నీరుగారిస్తే చూస్తూ ఊర్కొబోమన్నారరు. వెంటనే గ్రామంలో ఉన్నతాధికారులు పర్యటించి బాధితులకు భరోసా ఇవ్వాలన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయారు కాబట్టి.. బాధితుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.25లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా, 5ఎకరాల భూమి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబనికి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. అనంతరం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడి రైటర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి అశోక్, మహేష్, సమతా సైనిక్ దళ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కర్ణం రవికుమార్, శ్రీకాంత్, నర్సింలు, శ్రీకాంత్, బడంపేట శ్రీనివాస్, సమతా సైనిక్ దళ్ నాగపూర్ కన్వీనర్ రాములు, దిలీప్, జైపాల్, మక్బుద్, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా డివిజన్ అధ్యక్షులు సుభాష్, దశరథ్, రాకేష్, మచ్చేందర్, డిక్కీ జనార్ధన్, బాలు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు నిలిపివేయడంతో రైతుల రాస్తారోకో

ప్రభుత్వం హామీని తుంగలో తొక్కిన రైస్ మిల్లర్ యజమానులు



నవతెలంగాణ-తొగుట

ధాన్యం కొనుగోలు నిలిపివేయడం పట్ల రైతులు రాస్తారోకో చేశారు. సోమవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు నిలిపివేయడం పట్ల రైతు లు రాస్తారోకో చేపట్టారు. ఆరుగాలం పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతన్న అష్ట, కష్టాలు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు వల్ల రైతుల కష్టం వర్ణనాతీతం. అధికారులు, నాయకులు, ప్రజా పాలన అని చెప్పుకొని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని రైతన్నల సమస్యలను, బాధలను అర్థం చేసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. కొనుగోలును తక్షణమే సమస్యను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొంటామని ప్రభుత్వం చెప్పిన హామీని రైస్ మిల్లర్ యజ మానులు తుంగలో తొక్కి క్వింటాల్ వరి ధాన్యానికి నాలుగు కిలోల తరుగు ఇస్తేనే ధాన్యాన్ని తీసుకుంటామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు, పాలకులు వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

సిద్దిపేట కమీషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

సీపీ. డాక్టర్ బి. అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



లోకసభ ఎన్నికల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలుచేస్తూ సీపీ. డాక్టర్ బి. అనురాధ ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి 5వ తేదీ ఉదయం 6గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఐదుగురు కానీ అంతకంటే మించి గుమికూడవద్దని, ముందస్తు పర్మిషన్ లేకుండా టెంట్లు, షామియానాలు వేయవద్దని, డిజె సౌండ్ సిస్టం బాక్స్ సిస్టం పెట్టవద్దని, సభలు సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు జరపకూడదని, పటాకులు కాల్చకూడదని, జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసుల సూచనలు సలహాలు పాటించి సహకరించాలని సూచించారు.

విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కార్పొరేట్స్

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా దోపిడీ చేస్తున్నాయని.. విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జహీరాబాద్ పట్టణంలోని ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లక్ష్మణ్ హాజరై మాట్లా డు తూ..రాష్ట్రంలో పేద వారికి విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య ను అం గడి సరుకుగా మార్చాయన్నారు. పాఠశాలలు, జూని యర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటూ లక్షలాది రూపాయలు దోచుకుంటు న్నారని ఆరోపించారు. కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ, ఇతర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడం ద్వారా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మం డిప డ్డారు. ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యదేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఒకే కళాశాల అన ఎమతి పేరు మీద పదుల సంఖ్యలో కళాశాలలు నడుపు తున్నారన్నారు.ఫీజుల నియంత్రణ చట్టం పటిష్ఠంగా అమ లు చేయకుండా గత ప్రభుత్వం కాలయాపన చేయడం సరి కాదన్నారు. పాఠశాల విద్య ఫీజుల నియంత్రణపై తిరుపతి రావు కమిటీ వేసి దాని విషయాలు బహిర్గతం చేయ లేదన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవ స్థని పూర్తి ప్రక్షాళన చేసి, ఫీజుల నియంత్రణపై, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై ప్రభుత్వం చర్యలు తీసు కోవా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్,సహాయ కార్యదర్శి ఆనంద్, ఏఐఎస్ఎఫ్ సభ్యు లు ఇసాక్, ప్రవీణ్,లింగం, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



చైన్ స్నాచర్ అరెస్ట్

- 5 తులాల బంగారం స్వాధీనం
- సిద్దిపేట ఏసిపి మధు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

వరుసగా చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట ఏసిపి మధు తెలిపారు. సిద్దిపేట ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బందితో కలిసి రామునిపట్ల గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా, చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లీ గ్రామానికి చెందిన కుమ్మం రాకేశ్ సిద్దిపేట వైపు నుంచి తన మోటార్ సైకిల్ పై కరీంనగర్ వైపు వెళ్తూ అనుమానాస్పదంగా కనపడడంతో, అతన్ని ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద బంగారు ఆభరణాలు ఉండడం, వాటి వివరాలు అడుగగా తడబడుతూ సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి విచారణ చేయగా జల్సాలకు డబ్బులు లేనందున దొంగతనాలు చేసి జల్సాలు చేద్దామని నిర్ణయించుకుని చైన్ స్నాచింగ్ చేస్తున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. అతను మే 30న రామునిపట్లలో ఓ మహిళ మెడలో నుంచి చైన్ తెంపేందుకు ప్రయత్నించాడని, హుస్నాబాద్‌లోని మడద గ్రామంలో అదే రోజు ఓ మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలత్రాడు తెంపడంతో పాటు, కొండాపూర్ గ్రామ శివారులో మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు, అంతకు ముందు చిన్నకోడూర్ మండలంలోని చెర్ల అంకిరెడ్డిపల్లిలో వృద్ధురాలి మెడలో నుంచి బంగారు పుస్తెల తాడులను తెంపుకొని పారిపోయినట్లు తెలిపారు. నిందితుడి నుంచి 5 తులాల 9 గ్రాముల బంగారం తో పాటు, దొంగతనానికి ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకొని, అతన్ని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి, చిన్నకోడూర్ ఏఎస్ఐ దేవయ్య, సిబ్బంది పరుశరాములు, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు..



అప్పుడే నిండు నూరేళ్లు నిండాయా తల్లి

- కన్న తండ్రి హ్యాపీ పిజ్జాలో ఏదో కలిపి తాగించాడని అనుమానం
- తండ్రి శ్రీశైలంపై అనుమానస్పదంగా తల్లి సౌందర్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- ఎస్సై నవత గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

ముక్కు పచ్చలారని ఎనిమిదేళ్ల చిన్నారి అప్పుడే నిండు నూరేళ్లు నిండాయా అంటూ బోరున వినిపిస్తున్న విషాదకర సంఘటన మండల పరిధిలోని చేరిలా గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సేరిల గ్రామానికి చెందిన సౌందర్య, శ్రీశైలం దంపతుల ఏకైక కూతురు నిఖిత (8). గత మూడు రోజుల క్రితం కడుపు నొస్తుందని నిఖిత కన్న తండ్రి శ్రీశైలంకు చెప్పిందన్నారు. అంతలో హ్యాపీ పిజ్జా తీసుకువచ్చి అందులో ఏదో కలిపి తాగించాడని నిఖిత తల్లి సౌందర్య అనుమానం వ్యక్తం చేసింది. హ్యాపీ పిజ్జా తిన్న నిఖిత అస్వస్థతకు గురై గతన మూడు రోజుల నుంచి హైదరాబాదులోని నీలోఫర్ హాస్పటల్లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చనిపోయినట్లు తల్లి సౌందర్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భర్త శ్రీశైలంపైన అనుమానం ఉందని ఆమె పేర్కొన్నారు. పోస్టుమార్టం అయినా తర్వాత ఎలాంటి పాయిజన్ ఉందో డాక్టర్ల ద్వారా నిర్ధారణ అవుతుందని ఎస్సై నవత గౌడ్ తెలిపారు. సేరిలా గ్రామంలో మొన్నటి వరకు తోటి పిల్లలతో ఎంతో అల్లారుముద్దుగా చలాకిగా ఆడుకుంటూ ఉండేదన్నారు. కోడి పిల్లను గద్ద తన్నుకపోయే విధంగా అయిందని ఇరుగుపొరుగు వారు బోరున విలపిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
మంగళవారం | 04 జూన్ 2024 | www.navatelangana.com

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రవీణ్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బొల్లారం మున్సిపల్ యువజన కాంగ్రెస్ నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి దంపతులు సోమవారం ఉదయం వి.ఐ.పి బ్రేక్ దర్శన సమయంలో దర్శించుకున్నారు. వారికి తితిదే అధికారులు స్వాగతం పలికి, శ్రీవారి దర్శన అనంతరం వేద ఆశీర్వచనం చేయించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీవారిని కోరుకున్నట్టు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,వేణుపాల్ రెడ్డిలు అన్నారు. బొల్లారం మునిసిపల్ పరిధిలోని అల్తాఫ్ నూతన 'ఆన్ లైన్ సర్వీస్ అండ్ స్టేషనరీ సెంటర్'ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీ తో ఆన్ లైన్ సర్వీస్ సెంటర్ సేవలు అందిస్తున్న అల్తాఫ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు యాదయ్య గౌడ్, రత్నం, నాయ కులు ఖలీల్, మైబెల్లి, అజాం, ఖాసీం స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-పటాన్‌చెరు

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా కలెక్టర్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు తెలిపారు. పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నట్టు చెప్పారు. గత 2019 ఎన్నికల ఓట్ల లెక్కింపు కూడా గీతం యూనివర్సిటీలోనే నిర్వహించినట్టు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రతి టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్ ఒక కౌంటింగ్ అసిస్టెంట్ ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని మైక్రో అబ్జర్వర్‌తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గ్రౌండ్ ప్రకారం రిజల్ట్ నమోదు చేస్తారని పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రత్యేక హాల్లో ఏర్పాటు చేసినట్టు చెప్పారు.



జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని 13-జుక్కల్ (ఎస్సి) నియోజక వర్గం 255 పోలింగ్ కేంద్రాలకు గాను, 14 టేబుల్లు,19 రౌండ్లు, 14-బాన్సు వాడ కు సంబంధించి 258 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్స్, 19 రౌండ్లు, 15- యెల్లారెడ్డి సంబంధించి 270 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుల్లు,20 రౌండ్లు,16-కామారెడ్డికి సంబంధించి 266 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 19 రౌండ్లు, 35- నారాయణఖేడ్ సంబంధించి 296, అదనంగా 2 ఆక్సిలరీ, పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్స్, 22 రౌండ్లు, 36- ఆందోల్ (ఎస్‌సి) సంబంధించి 313 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 23 రౌండ్లు, 38- జహీరాబాద్ సంబంధించి 313 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 23 రౌండ్ల ద్వారా కౌంటింగ్ నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈవీఎం కౌంటింగ్‌కు సంబంధించి ప్రతి టేబులు ఒక కౌంటింగ్ సూపర్వైజరు, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, మైక్రో అబ్జర్వర్‌తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్టు నమోదు చేస్తారన్నారు. పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని, హెూమ్ ఓటింగ్, విధులలో వున్న సిబ్బంది సంబంధించిన ఓట్లను 14 టేబుల్స్ ద్వారా కౌంటింగ్ జరుగుతుందని, ఒక టేబుల్కు ఒక సూపర్వైజరు, ఇద్దరు అసిస్టెంట్లు, తహశీలుదారు స్థాయి ఏఆర్‌ఓ ఉంటారని, 14 టేబుల్స్ సంబంధించి ఎ.ఆర్.ఓ.లు ఉంటారని తెలిపారు. దీనితో పాటు సర్వీసు ఓటర్లకు సంబంధించి ఇటిపిబిఎస్ పద్ధతిలో స్కానింగ్ ద్వారా కౌంటింగ్ నమోదు చేయబడుతుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, ఇద్దరు అబ్జర్వర్లు గోపాల్ జి తివారి, ప్రదీప్ సింగ్ సంగ్వాత్ లు ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రక్రియలను పరిశీలిస్తారని తెలిపారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో నేటి ఉదయం 5 గంటలకు కౌంటింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి కౌంటింగ్ సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బంది అన్ని విధాల సన్నద్ధం చేసినట్లు తెలిపారు.

ఏఆర్‌వోలు అప్రమత్తతతో వ్యవహరించాలి..

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వీఆర్వోలతో సోమవారం సమావేశమయ్యారు. ఏఆర్‌ఓలు ఆయా నియోజకవర్గాలకు సంబంధించి పూర్తి బాధ్యతలు తీసుకొని అప్రమత్తత వ్యవహరించాలని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఎన్నికల ఫలితాలను నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల పరిశీలకులు వివిధ పార్టీల ఏజెంట్లు అభ్యర్థులు తో సమన్వయపరిచి ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యేలా ఏఆర్వోలు పనిచేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని ఏఆర్వోలకు సూచించారు.అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ వల్లూరి క్రాంతి వేరువేరుగా సమావేశమయ్యారు. ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఏజెంట్లు వారికి కేటాయించిన కౌంటింగ్ కేంద్రంలోనే ఉండాలన్నారు. ఏఆర్‌ఓల వద్దకు అభ్యర్థులు మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉందన్నారు. నిర్దేశిత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యేలా రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్‌ఫోన్లు కౌంటింగ్ కేంద్రానికి తీసుకురావద్దని సూచించారు. కౌంటింగ్ పాసులతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకువస్తేనే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపులో ఏవైనా సమస్యలు తలెత్తితే రిటర్నింగ్ అధికారికి గానీ ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయాలని అభ్యర్థులకు, రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ ఐఏఎస్ మనోజ్, డీఆర్‌ఓ పద్మజారాణి పాల్గొన్నారు.

ఘనంగా హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

ఆయన్ను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.



జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మానిక్‌రావు సోమవారం ఉదయం హరీశ్‌రావు ఇంటికెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, పీఏసీఎస్ చైర్మెన్ స్రవంతి అరవింద్ రెడ్డి, ఉద్యమ కారుడు సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఝరాసంగం మండలాధ్యక్షులు వెంకటేశం, మాజీ ఆలయ చైర్మెన్ నర్సింహాగౌడ్, ప్రభు పటేల్, మ్యాతరి ఆనంద్ ,ప్రవీణ్ పాటిల్, నరేష్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



హరీశ్‌రావు పుట్టినరోజును పురస్కరించుకుని ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు నామ రవికిరణ్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ వైద్యశాల రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, ముత్యాల చందు, కేతకి ఆలయ మాజీ చైర్మెన్ నీల వెంకటేశం, మాజీ పట్టణ అధ్యక్షులు యాకుబ్, మోహిద్దీన్, హజ్ కమిటీ మాజీ సభ్యుడు యూసుఫ్ ,మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, సీనియర్ నాయకులు ఖలీం, తులసి దాస్, ఆర్ సుభాష్, పస్తాపూర్ గ్రామ సీనియర్ నాయకులు పురుషోత్తమ్ రెడ్డి, ఇసాం తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట : మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మ న్ మఠం బిక్షపతి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. హైదరాబాదులోని హరీశ్ రావు స్వగృహానికి వెళ్లి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



జోగిపేట పట్టణంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి హరీశ్‌రావుకు శుభాకా ంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ డి.బి.నాగభూషణం, పట్ట ణాధ్యక్షులు సార శ్రీధర్, నాయకులువెంకటేశం, శంకరయ్య, వీరేశం, శ్రీనివాస్, సుధాకర్‌గౌడ్,శంకర్, పోచయ్య,విఠల్, బెతయ్య, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



ఐడీఏబొల్లారం : మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి ఆధ్వర్యంలో హరీశ్ రావు పుట్టి నరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని అనాథ డిజైర్ సొసైటీలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, మునిసిపల్ కౌన్సిల్లర్లు వేణుపాల్ రెడ్డి, పుండరీకం, మన్నే సతీష్ , సాయి కిరణ్, శ్రీకాంత్ యాదవ్, ప్రభు, యాది రెడ్డి, మాజీ ఎంపీ టీసీ యాదయ్య గౌడ్, శేష రెడ్డి , జనార్దన్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మూసిన బడులు తెరిపించాలి..

విద్యార్థుల నమోదు పెంచుటకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థుల నమోదు లేని కారణంగా మూసివేసిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ప్రభుత్వ బడులు బలోపేతం చేయుటకు తగు చర్యలు చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పరమేశం కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత పదేండ్లలో ఆరు వేల పాఠశాలలు మూసివేశారన్నారు. బడులు మూసివేయడం వలన పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు బడికి దూరమై, విద్యను పొందే హక్కును కోల్పోతున్నారన్నారు. ప్రయివేటు బడుల్లో చేరినప్పటికీ ఆర్థిక భారంతో మధ్యలోనే చదువు ఆపివేయవలసి వస్తున్నదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతీ నివాస ప్రాంతంలో పాఠశాల ఉండేలా చర్యలు తీసుకొని, విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల నమోదు కోసం, మూతపడిన బడులు మళ్ళీ తెరిచేలా బడి బాట కార్యక్రమంలో ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, లక్ష్మయ్య యాదవ్, సీనియర్ నాయకులు భూమి శ్రీనివాస్, మహేశ్వర్, విశ్వనాథం, మహిపాల్, శివకుమారాస్వామి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



డీడీఎస్, కేవీకే ఆధ్వర్యంలో కంది విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్

డీడీఎస్, కేవీకే ఆధ్వర్యంలో మొగుడంపల్లి మండలం ఉప్పర్పల్లితాండా, జహీరాబాద్ మండలం జిడిగడ్డతాండా, ఒంటెల్‌గడ్డతాండా, సిద్దపూర్‌తాండాలో రైతులకు కంది విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినట్టు శాస్త్రవేత్త రమేష్ తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులకు కంది పంట సాగు విధానంపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం 105 మంది రైతులకు కంది విత్తనం రకం టీడీఆర్‌జి -59, 420 కిలోల విత్తనాల పంపిణీ చేశారు. పంటల యాజమాన్య శాస్త్రవేత్త రమేష్ సాగు విధానం గురించి వివరించారు. టీడీఆర్‌జి 59 కంది రకం 2021లో వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరు నుంచి విడుదల చేశారన్నారు. 170 రోజుల కాల పరిమితి కలిగి ఎకరాకు 8-10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. ఇది ఎండు తెగులు, స్టేరిలిటీ మోసాయిక్ వైరస్‌ను తట్టుకుంటుందన్నారు. కంది విత్తనం జూన్ 15 నుంచి జులై 15 వరకు విత్తుకోవచ్చు అన్నారు. ఎండు తెగులు సమస్య ఉన్న భూమిలో ఎండు తెగులు తట్టుకునే రకాలు టీడీఆర్ జి- 4,59, ఐసిపిహెచ్-2740, ఆశ, మారుతి మరియు డబ్ల్యు ఆర్ జి-65 వేసుకోవాలన్నారు. ట్రికోడర్మ విరిడి కిలో విత్తనానికి 10 గ్రాములతో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా జీడిగడ్డతండా, ఒంటెలు గడ్డతాండా, ఉప్పర్పల్లితాండా, సిద్దాపూర్‌తాండా రైతులు పాల్గొన్నారు.

సాగు పనుల్లో బిజీ బిజీ..

- దుక్కులు దున్నుతూ పనుల్లో నిమగ్నమైన రైతులు
- ఈసారి కూడా పత్తి వైపే అన్నదాత చూపు
- విత్తనాల కొనుగోళ్లలో తస్మాత్ జాగ్రత్త
- పంట మార్పిడితో మంచి దిగుబడులు
- ఏవో లావణ్య సూచనలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



వానాకాలం ఖరీఫ్ పంటల సాగు దగ్గర పడడంతో రైతన్నలు సాగు పనుల్లో బిజీ అయ్యారు. ఎక్కడ చూసినా ట్రాక్టర్లు, ఎడ్లతో దుక్కి దున్నుతూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మరోపక్క రైతులు ఖరీఫ్ పంటల్లో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై మండలంలో వ్యవసాయ శాఖ అధికా రులు పలు అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నారు. నకిలీ విత్తనాలు కొనకుండా, విత్తనాల కొనుగోలులో, చీడ పురుగులు పట్ల నివారణ చర్యల పట్ల రైతులను అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే చిన్న చిన్న జల్లులు పడు తుండడం.. వారం రోజుల్లో పూర్తిస్థాయి వర్షాలు రాష్ట్రాన్ని తాకుతాయనే వాతావరణ సూచనలతో దుక్కులన్నింటిని చదును చేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలో 19,806 మంది రైతులు ఉన్నారు. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో 30,785 ఎకరాల్లో పత్తి, 3098 ఎకరాల్లో సోయా, 30,723 ఎకరాల్లో కంది, 1285 ఎకరాల్లో పెసర, 649 ఎకరాల్లో మినుము పంటలను రైతులు సాగు చేశారు. ఈ యేడు కూడా పత్తి వైపే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని సిద్ధం పెట్టుకున్న రైతులు.. ఒక్క వర్షం పడితే ఇంకో సాలు దున్ని విత్తనాలు పెట్టడానికి సిద్ధమయ్యారు. చాలా మంది ఇప్పటికే విత్తనాలు కూడా కొనుగోలు చేస్తున్నారు. అయితే గతేడాది కంటే ఈయేడు పెట్టుబడి పెరిగిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దుక్కులు దున్నిన నాటి నుంచి విత్తనాలు, ఎరువులు, కూలీలను కలుపుకుని ఒక ఎకరా పత్తిసాగు చేయడానికి సుమారు రూ. 40,000 పెట్టుబడి అవుతుందని చెబుతున్నారు. అయితే గతేడాది అధిక వర్షాలతో కనీసం పెట్టుబడి కూడా రాలేదని వాపోతున్నారు.

5 ఎకరాలు సిద్ధం చేశాను



ఈసారి 5 ఎకరాల్లో పత్తి వేసేందుకు ఇప్పటికే దుక్కి దున్ని సిద్ధం చేశాను. వర్షాల కోసమే ఎదురు చూస్తున్నాను. మంచి వర్షం పడగానే మరో మారు దుక్కి దున్ని విత్తనాలు నాటుతాం. పంట దిగుబడి కోసం వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తున్నాం. కానీ ఈసారి విత్తనాలు, ఎరువులు ధరలు పెరగడంతో పెట్టుబడి కూడా పెరిగింది.

- జైపాల్ రెడ్డి, ముంగి గ్రామ రైతు

పంట మార్పిడితో మంచి దిగుబడులు



రైతులు పంట మార్పిడితో మంచి దిగుబడులు పొంద వచ్చు. తొలకరి వర్షాలు పడ్డాక విత్తనాలు వేసుకోవాలి. అధిక దిగుబడి కోసం వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించాలి. విత్తనాలు కొనేముందు జాగ్రత్తలు తీసుకోవాలి. తప్పనిసరిగా రసీదు తీసుకుని భద్రపర్చుకోవాలి. లూస్ విత్తనాలు కొనొద్దు. లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద మాత్రమే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలి.

- లావణ్య, మండల వ్యవసాయ అధికారి



విత్తనాలు అందుబాటులోఉంచాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలని బీజేపీ సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు విత్తనాలను అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. దాంతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాల ని కోరారు. గత ప్రభుత్వం ప్రధానమంత్రి పసల్ బీమా యోజన అమలు చేయని కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయారని.. కొత్త ప్రభుత్వమైన పసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలన్నారు. రుణమాఫీ చేయకపోవడంతో రైతులకు ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ రుణాలను తీసుకునే అవకాశం కోల్పో వాల్సి వస్తున్నదన్నారు. రైతులకు రుణమాఫీ వెంటనే చేప ట్టాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతుల పక్షాన పోరా టం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, జిల్లా నాయకులు మాణిక్‌రెడ్డి, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు లింగమూర్తి, బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయ కుమార్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజ్ పాల్గొన్నారు.

'సన్రోహి'లో తక్కువ ధరలకే కార్పొరేట్ వైద్యం

- ఇది చాలా అభినందనీయం : ఎమ్మెల్యే మాణికరావు

నవతెలంగాణ-జహీరాబాద్



తక్కువ ధరలకే కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు సన్రోహి వైద్యశాల బృందం ముందుకు రావడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. డీసీఎంఎస్ చైర్మెన్‌తో కలిసి సన్రోహి వైద్యశాల నూతన భవనాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ రహదారి ఉన్నందున జహీరాబాద్‌లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి ప్రాంతంలో కార్పొరేట్ వైద్యశాలలు లేకపోవడంతో మెరుగైన చికిత్స నిమిత్తం క్షతగాత్రులను హైదరాబాద్ వైద్యశాలకు తరలించే క్రమంలో చాలామంది ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారన్నారు. అలాంటి వారిని రక్షించేందుకు సన్రోహి వైద్యశాల యజమాన్యం కృషి చేయాలన్నారు. కార్పొరేట్ వైద్య సంస్థలు రావడంతో స్థానిక యువతకు ఉపాధితో పాటు సేవలు కూడా లభిస్తాయన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు ఎన్ని కార్పొరేట్ సంస్థలు వచ్చిన వాటికి ఆహ్వానిస్తామన్నారు. అనంతరం గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ శైలజ మాట్లాడుతూ.. సన్రోహి వైద్యశాల గత ఏడేండ్లుగా జహీరాబాద్ పట్టణంలో వివిధ రకాల వైద్య సేవలు అందిస్తూ నియోజకవర్గంలోని ప్రజలతో పాటు పక్క రాష్ట్ర ప్రజల కూడా సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నదన్నారు. ఈ వైద్యశాల సేవలు నియోజకవర్గంతో పాటు కర్నాటక, మహారాష్ట్రకు చెం దిన వారు కూడా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమ వైద్యశాలలో ఐసీయూ, డయాలసిస్, 2డి ఈకో ఎమర్జెన్సీ సేవలను అందించేందుకు 24 గంటల పా టు వైద్యులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. అందరి సహకారంతోనే జహీరాబాద్‌లో 52 బెడ్ల కార్పొరేట్ వైద్య శాలను ఏర్పాటు చేశామని.. ఇకముందు కూడా అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బర్దిపూర్ అవ ధూతగిరి మహారాజ్. ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎస్సీ కార్పొ రేషన్ చైర్మెన్ వై నరోత్తం, వైద్యశాల మేనేజర్ మహమ్మద్ నశీర్, వైద్యులు సంజీవ్‌కుమార్, వివిధ మత గురువులు, నామ రవి కిరణ్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

అందోల్ ఎంపీఓపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

పంచాయతీ కార్యదర్శులపై వేధింపులే కారణం?

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండల పంచాయతీ అధికారి సౌజన్యపై మండల కార్యదర్శి లు సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అంతకుముందు జిల్లా పంచాయతీ అధికారి, అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, ఎంపీడీవో రాజేష్‌లకు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యద్శులు, పంచాయతీ ఆపరేటర్లపై వేధింపులు భరించలేక పోతున్నామని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ స్టేషనులకు మంజూరైన డబ్బులను తమతో సంతకాలు చేయించుకొని డబ్బులు మాత్రం ఆమె తీసుకుందన్నారు. డబ్బుల విషయంలో ఆమెను అడిగితే.. పంచాయతీలో మీరు చూసుకోవాలని తమకు సూచించినట్లు వారు పేర్కొన్నారు. ప్రతి నెల పంచాయతీల నుంచి తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో గత్యంతరం లేక ఇటీవల కాలంలో రూ.2 లక్షలు జమ చేసి ఇచ్చినట్లు వారు ఆరోపించారు. ఎంపీఓ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నా.. గ్రామ కార్యదర్శి ఆమె వేధింపులు తాళలేక లీవ్ పెట్టి వెళ్లిపోయారన్నారు. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఫీల్డ్ విజిట్ చేసి సరెండర్ ఆర్డర్ ఇప్పిస్తానని భయపెడుతున్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సంతోష్ కుమార్ అనివార్య కారణాలవల్ల హాజరు కాకపోతే ఆయన జీతం వేరే ఆపరేటర్ పేరు పైన చెక్కు రాయించుకొని డబ్బులు తీసుకున్నదన్నారు. పంచాయతీ కార్యదర్శులకు, కంప్యూటర్ ఆపరేటర్లుకు తెలియకుండా వేరే వారితో పేమెంట్ చేయిం చుకుంటున్నదన్నారు. కమిషనరేట్ కార్యాలయంలో తనకు తెలిసిన వారు ఉన్నారని.. వారు తాను చెప్పినట్టు చేయక పోతే ఉద్యోగాలు ఊడదీస్తానని హెచ్చరిస్తున్న దన్నారు. ఎం పీఓ సౌజన్య చేస్తున్న వేధింపులపై జిల్లా కలెక్టర్, జిల్లా పం చాయతీ అధికారి, మండల అధికారులు స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-కంది



మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షులు మదు సుధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు పెన్షన్‌ను పెంచుతామని చెప్పి దొంగ హామీలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వారి మోసపూరితమైన మాటలు బట్టబయలయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాబట్టి వచ్చే లోకల్ బాడి ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భారీ విజయం సాధించేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పట్నం మాణిక్యం, శివకుమార్, నందా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్



ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పీఎస్ఆర్ టీం సభ్యులు లక్ష్మణ్ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ప్రాంతంలో అలుపెరుగని పోరాట యోధుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అని కొనియాడారు. పదేండ్ల నుంచి కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై తక్షణం స్పందిస్తున్నారన్నారు. కాబట్టి నారాయణఖేడ్ అభివృద్ధి కావాలంటే అలాంటి నాయకుడికి మంత్రి ఇవ్వాలని కోరారు.

చిరుజల్లులతో చల్లబడిన వాతావరణం

నవతెలంగాణ-న్యాల్‌కల్

వేసవి ఎండల ఉక్కపోకతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు ఆదివారంరాత్రి వాతావరణం చల్లబ డడంతో ఉక్కపోత నుంచి కాస్త విము క్తి లభించింది. మండలంలోని న్యాల్‌కల్, చాల్కి, ముంగి, గంగ్వార్, మామి డ్గి, హద్నూర్, రేజింతల్ ఆయా గ్రామాల్లో ఒక్కసారిగా ఈదురు గాలులతో వర్షం జల్లులు పడడంతో.. ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మరోపక్క చెరకు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా చిన్నపాటి చినుకులు కురిసినా కరెంటు కట్ చేస్తున్నారని.. దాంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఇది పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

వర్ష కాలంలోనైనా కాలుష్య పరిశ్రమలను తనిఖీ చేయాలి



కాలుష్య నివారణ జేఏసి చైర్మన్ జి.హనుమాన్‌గౌడ్

నవతెలంగాణ-సంగారెడ్డి : వర్ష కాలంలోనైనా కాలుష్య పరిశ్రమలను అధికారులు తనిఖీ చేయాలని కాలుష్య నివారణ జేఏసి చైర్మన్ జి.హనుమాన్‌గౌడ్ డిమాండ్ చేశారు. ప్రతి వర్షాకాలంలో కాలుష్యం పరిశ్రమలు కామన్ ఇఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ఖర్చులు తప్పించుకోటానికి వర్షపు నీటిలో కాలుష్య జలాలను ఔట్‌లెట్స్ ద్వారా బయటకి వదులుతున్నారని ఆయన ఆరోపించారు. దీని వల్ల భూగర్భ జలాలే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లాలోనే 32 చెరువులు కలుషితమై, వాటిలో చేపలు తరచూ చనిపోతున్నాయన్నారు. గతంలో 14 చెరువులు కాలుష్యానికి గురి కాగా సుప్రింకోర్టు, గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు చెరువులను శుద్ధి చేయాలని ఆదేశించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. గత బీఆర్ఎస్. ప్రభుత్వం తెలంగాణలో కాలుష్య సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని ఆయన ఆరోపించారు. గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు, సుప్రిం కోర్టు ఆదేశాలను, కాలుష్య జి.ఓ.లను బేఖాతర్ చేశారన్నారు. సంవత్సరం మొత్తంలో కాలుష్య టాస్క్‌ఫోర్స్, కాలుష్య నివారణ అధికారులు చెరువులను శుద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ వర్షాకాలంలోనైనా కాలుష్య జలాలను వర్షపు నీటిలో ఔట్‌లెట్స్ ద్వారా బయటికి వదలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కాలుష్య నివారణ జేఏసీ తరపున కోరనున్నట్లు గౌడ్ పేర్కొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్సింగి



బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రోమాల రాజు చెల్లెలి వివాహం మండల కేంద్రంలోని చంద్రా రెడ్డి గార్డెన్స్‌లో సోమవారం జరిగింది. వివాహ వేడుకకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై వధూ-వరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు నార్సింగి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, తాజా మాజీ వార్డు సభ్యుడు జోగు జీవన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, పెద్ద తాండా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

నేడే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్

- పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ షురూ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

మెదక్ పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 4వ తేదీ మంగళవారం బీవీఆర్‌ఐటి కళాశాలలో జరగనున్న కౌంటింగ్ ప్రక్రియకు మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం నర్సాపూర్ పట్టణంలోని బీవీఆర్‌ఐటి కళాశాలలో, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని కౌంటింగ్ అబ్జర్వర్, పటాన్ చెరువు, సంగారెడ్డి కౌంటింగ్ అబ్జర్వర్ వీ.ఎం ప్రజాపతి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత ఏఈఆర్వోలతో కలసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ మంగళవారం ఉదయం 5 గంటలకు అబ్జర్వర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్, నర్సాపూర్, సిద్దిపేట్ దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్‌లను బీవీఆర్‌ఐటి కాలేజ్ నర్సాపూర్‌లో, సంగారెడ్డి, పటాన్ చెరువు, నియోజకవర్గాలు సంబంధించి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ బీవిఆర్‌ఐటి ఆడిటోరియంలో ఉంటుందన్నారు. ఇప్పటికే పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్లో సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు.





టేబుల్స్.. రౌండ్‌ల వారిగా..

జిల్లా పరిధిలోని మెదక్ -14 టేబుల్స్, 20 రౌండ్‌లు, నర్సాపూర్ 14 టేబుల్స్ -22 రౌండ్స్, సిద్దిపేట్ 14 టేబుల్స్ -20 రౌండ్లు, దుబ్బాక -14 టేబుల్స్ 19 రౌండ్స్, గజ్వేల్ -15 టేబుల్స్ 22 రౌండ్స్, పటాన్ చెరువు- 18 టేబుల్స్ 23 రౌండ్స్, సంగారెడ్డి 14 టేబుల్స్ 21 రౌండ్స్, పోస్టల్ బ్యాలెట్ 18 టేబుల్స్ 2 రౌండ్స్‌లో జరుగుతాయన్నారు. పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, సంబంధిత కౌంటింగ్ నిర్వహణలో పాల్గొనే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమానికి సిద్ధం కావాలి

- తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి
- ప్రతిపక్ష పాత్రలో ప్రజా గొంతుకగా పోరాడాలి
- రానున్న రోజుల్లో కక్ష్యసాధింపు కేసులు పెట్టే అవకాశాలున్నాయి
- కార్యకర్తలందరికీ అండగా నిలుస్తాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





నవతెలంగాణ-మెదక్

ఉద్యమ స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణాను కాపాడుకునేందుకు రెండవ మలి దశ తెలంగాణా ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డిలు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాల్లో అమరులను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జెడ్పీ ఛైర్పర్సన్ హేమలతశేఖర్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్‌తో పాటు జెడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. అప్పుడెట్ల ఉండే తెలంగాణ ఇప్పుడు ఎట్లా మారింది తెలంగాణ అనే అంశం పై పలు సన్నివేశాలతో కూడిన వీడియోను ప్రొజెక్టర్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్థితిగతులు పదేళ్ల క్రితం ఎలా ఉండే అని, ఆ తర్వాత బీఆర్ఎస్ పాలనలో ఎలా మారాయని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరుగని ఉద్యమాలు ఎన్నో జరిగాయని తెలిపారు. కానీ కేసీఆర్ అనే మహా శక్తి వల్లనే తెలంగాణ వచ్చిందని వివరించారు. సమైక్య పాలనలో నీళ్ళు, నిధులు, నియామకాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి పోరాటాలు, ఆత్మ బలిదానాలతో తెలంగాణ తెచ్చుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ అవతరణ తర్వాత కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసిందన్నారు. చెక్ డ్యాంల ఏర్పాటు వల్ల సస్యశ్యామలం అయినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. పదేళ్లలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ 1గా కేసీఆర్ నిలిపారని తెలిపారు. దశాబ్ద కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ అన్ని వనరులను ఏర్పాటు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అధికారంలో ఉన్నా లేకున్నా ఉద్యమం చేయాలని కేసీఆర్ చెప్పారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టే పరిస్థితులు ఉన్నాయని, ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ నేతృత్వంలో పదేళ్ల క్రితం వరకు జరిగిన ఉద్యమాన్ని చూశామని, పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన అభివృద్ధిని చూశామని, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రలో కేసీఆర్‌ను మరో కోణం చూడబోతున్నామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 14 ఏళ్ల అకుంఠిత దీక్షతో కేసీఆర్ వ్యూహ రచన చేసి మలి దశ ఉద్యమంతో తెలంగాణ తెచ్చుకోవడం జరిగిందన్నారు. పోరాటాలకు వెనుకాడకుండా అందరితో కలిసి ఉద్యమం చేశామన్నారు. 2001 నుంచి తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ఉద్యమించామని తెలిపారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేశారన్నారు. శ్రీకాంతాచారి లాంటి 1200 మంది ఆత్మ బలిదనాలు, కేసీఆర్ ఆమరణ నిరహార దీక్ష ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామన్నారు. యావత్ తెలంగాణ కేసీఆర్‌కు సీఎంగా పట్టం కట్టారన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు తెలంగాణను పట్టిపీడించిన అన్ని సమస్యలకూ కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాకో కలెక్టరేట్, ఎస్పి కార్యాలయాలను ఏర్పాటు చేశారన్నారు. అయితే అబద్దాల హామీలతో కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వచ్చిందన్నారు. హైదరాబాద్‌కు, తెలంగాణకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజా గొంతుకగా పోరాడుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అరాచక కేసులు పెట్టినా, ఇబ్బంది పెట్టినా వాటిని ఎదుర్కొని కార్యకర్తలకు అండగా ఉంటామని తెలియజేశారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, ఆర్ కె శ్రీనివాస్, భీమరి.కిషోర్, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, హవేళిఘనాపూర్ ఎంపీపీ శేరి. నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లాలోని మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫసల్ భీమాను అమలు చేయాలి



నవతెలంగాణ-మెదక్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం మెదక్ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు. గత ప్రభుత్వం సరిగ్గా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకపోవడం వల్ల అతివృష్టి, అనావృష్టి వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట నష్టపరిహారం రానందున చాలా మంది నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ప్రధానమంత్రి ఫసల్ బీమా (పంటల బీమా యోజన) యోవజనను తక్షణమే అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 2 లక్షల లోపు వ్యవసాయ రుణాన్ని మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని నెరవేర్చలేకపోయిందన్నారు. వెంటనే రైతులకు రుణమాఫీ చేయకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ ప్రెసిడెంట్ నాని ప్రసాద్, మెదక్ మండల ప్రెసిడెంట్ ప్రభాకర్, మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రాహుల్, మెదక్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ వెంకట్ గౌడ్, మెదక్ టౌన్ ఉపాధ్యక్షులు రాములు, బీజేపీ కార్యకర్తలు శివ, సన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో దాసరి లక్ష్మయ్య గత కొన్ని సంవత్సరాల నుంచి పక్షవాతం తో ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడంతో లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు నీరుడి దాసు నిత్యావసర సరకులు, 50 కిలోల సన్న బియ్యం తన వంతుగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్బునీ, సాయిలు, చాంద్ పాషా, దాసరి తుమ్మ మల్లేశం, సొంగ రాములు ఉన్నారు.



పేరుకే గజ్వేల్ ఆర్టీవో కార్యాలయం

- వారానికి రెండు రోజులే
- మళ్లీ పని పడితే సిద్దిపేటకు పోవాలే
- పూర్తిస్థాయి ఏర్పాటవని ఆర్టిఏ కార్యాలయం
- మంత్రి పొన్నం దృష్టి పెట్టాలి





నవతెలంగాణ-గజ్వేల్

కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికార సిబ్బందిని, భవనాలను ఎక్కడా ఏర్పాటు చేయలేదు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండే రెవెన్యూ స్థాయి కార్యాలయాల్లో సరైన సిబ్బంది అధికారులు లేకపోవడం వల్ల అవి ఏర్పాటు చేసి కూడా నిరుపయోగంగానే ఉన్నాయంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. గజ్వేల్ ఆర్టిఏ కార్యాలయానిది ఇదే పరిస్థితి. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి మంత్రి హరీష్ రావు గజ్వేల్‌లో ఆర్టిఏ కార్యాలయం ఏర్పాటు చేసినప్పటికీ వినియోదారులకు ఏ మాత్రం వినియోగంగా లేదు. వారానికి రెండు రోజులు మాత్రమే గజ్వేల్‌లో సేవలు అందిస్తున్నారు. దీంతో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానిక నాయకుల నిర్లక్ష్యంతో గజ్వేల్‌లో పూర్తిస్థాయి ఆర్టిఏ కార్యాలయం ఏర్పడలేకపోయింది. స్థానిక నాయకులు ఏ విషయాన్ని కూడా అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోకపోవడం వల్ల ఇప్పుడు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గజ్వేల్ డివిజన్లో ప్రతి మంగళ, శుక్రవారం అధికారులు వచ్చి వాహనాలు తనిఖీలు చేసి లైసెన్సులు మంజూరు చేస్తున్నారు. ఈ కేంద్రాల్లో రెండు రోజులు మాత్రమే సేవలు అందుతున్నాయి మిగతా ఐదు రోజులు పనుల కోసం సిద్దిపేటకు వెళ్ళవలసి వస్తుంది. ఇటీవల హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. మంత్రిపై గజ్వేల్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గజ్వేల్‌లో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేసినా ఫలితం లేదని, పేరుకు మాత్రమే బోర్డు పెట్టి అంతంత సేవలు అందిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ హయాంలోనే పూర్తిస్థాయి కార్యాలయం ఏర్పాటు కాకపోవడం విమర్శలకు దారితీస్తుంది. గజ్వేల్ ఆర్టీవో కార్యాలయం మినీ స్టేడియంలో ఏర్పాటు చేసి అప్పటి పాలకులు చేతులు దులిపేసుకున్నారు. మినీ స్టేడియం లేకుండా అప్పటి ప్రభుత్వం చేసిందని విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్లుగా ఉండగా జిల్లా కేంద్రంలో రవాణాశాఖ కార్యాలయం ఉంది. గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్ కేంద్రాలుగా ఆవిర్భవించగా, డివిజన్లతో పాటు చేర్యాలలోనూ వారం రెండు రోజుల పాటు అధికారులు సేవలందిస్తున్నారు. గజ్వేల్ డివిజన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం, హుస్నాబాద్లో ప్రతి సోమవారం, గురువారం, చేర్యాలలో బుధవారం, శనివారం రవాణాశాఖ అధికారులు సేవలను అందిస్తున్నారు. ఈ వారాల్లో ఆయా కేంద్రాల్లో ఎంవీఐలు అందుబాటులో ఉంటారు. ఈ కేంద్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్ వాహన రిజిస్ట్రేషన్ ఇతరత్రా సేవలు రెండు రోజులు మాత్రమే అందుతున్నాయి. మిగతా రోజుల్లో సిద్దిపేట జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. ఇటీవల హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ బాధ్యతలు చేపట్టడంతో పూర్తిస్థాయి ఆర్టీఏ సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లావాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాలలో వారానికి రెండు రోజులు మాత్రమే రవాణాశాఖ అదికారుల సేవలు అందుబాటులో ఉండడంతో మిగతా రోజుల్లో ఏ సేవను పొందాలన్నా సిద్ధిపేట జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. ఇక ట్రాన్స్పోర్టు వాహనాలకు ట్రాన్ఫర్, ఇతర అనుమతులు పొందాలంటే తప్పనిసరిగా సిద్దిపేటకు వెళ్లాల్సిందే. గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాలలో కేవలం కొత్త లైసెన్స్, లైసెన్స్ రెన్యువల్, వాహనాల రిజిస్ట్రేషన్ల సేవలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. డివిజన్ కేంద్రాల్లో రవాణా సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం తప్పడంతో పాటు ప్రజలకు, సమయం, శ్రమ, డబ్బు ఆదా అవుతుంది. అయితే ఆయా డివిజన్లలో శాశ్వత కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్నా ఫలితం లేకుండాపోయింది. గజ్వేల్ మినీ క్రీడా స్టేడియంలో ఆర్టిఏ కార్యాలయం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఈ తాత్కాలిక కార్యాలయాలకు శాశ్వత భవనాలు అందుబాటులో లేకపోవడంతో అద్దె భవనాల్లో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

మంత్రి పొన్నం దృష్టి పెట్టాలి

హుస్నాబాద్ శాసనసభ్యుడిగా ఎన్నికై రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్‌పై జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గాల ప్రజలు ఆశలు పెంచుకున్నారు. రవాణా శాఖ మంత్రిగా, జిల్లా మంత్రిగా, జిల్లా శాసనసభ్యుడిగా ఈ ప్రాంత ప్రజలకు రవాణా శాఖ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరుకుంటున్నారు. ఆయన నియోజకవర్గంతో పాటు అన్ని నియోజక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్టీఏ కార్యాలయంతో పాటుగా శాశ్వత భవనాలను మంజూరు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టిపెట్టి గజ్వేల్లో శాశ్వత ఆర్టీవో భవనానికి మంత్రితోపాటు నర్సారెడ్డి కృషి చేయాలని గజ్వేల్ ప్రజలు కోరుతున్నారు.

వర్ష బీభత్సం, ఎగిరిపోయిన ఇంటి పైకప్పులు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కేశ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చ నాయక్ తండా, చెరువు ముందు తండాలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి బానోత్ రాజు, బానోత్ లోక్యలకు చెందిన ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. దీంతో ఇంట్లో ఉండే బియ్యం, దుస్తులు ఇతర నిత్యావసర వస్తువులు తడిసి ముద్దయ్యాయి. నిరుపేద కుటుంబీకులైన వీరిని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1992-93 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత కలిసిన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకొని. బ్రతుకు, బ్రతికించు అనే ట్రస్టును ఏర్పాటు చేసుకొని పాఠశాలకు ఏ అవసరం ఉన్నా ఆదుకునేందుకు ముందుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న మండల పార్టీ అధ్య క్షులు

నవతెలంగాణ-తొగుట



రక్తదాన శిబిరంలో మండల పార్టీ అధ్యక్షులు జీడి పల్లి రాంరెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. సోమవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిద్దిపేట బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తొగుట మండల పక్షాన రక్తదానం చేశారు. ఆయన వెంట నాయకులు సుతారి రాంబాబు, ప్రభాకర్ రెడ్డి తది తరులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారికి జడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.

ప్రజా సేవకుడు హరీశుడు

- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

నిత్య ప్రజా సేవకులు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అని ఎఫ్డిసి మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. హరీష్ రావు జన్మదిన సందర్భంగా సిద్దిపేటలో సోమవారం హరీశ్‌రావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎక్కడ ఆపద వచ్చినా క్షణాల్లో ఇంటిముందు వాలుతారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో అభివృద్ధిలో ముందుకు వెళుతూ మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత హరీష్ రావుకే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకపోయారని తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్‌తో పాటు హరీష్ రావు ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ సూచనలు సలహాలు పాటిస్తూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు వెళ్లిందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాకుండా గజ్వేల్, దుబ్బాక, ఇతర నియోజకవర్గాల అభివృద్ధిపై కూడా హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో 50 సంవత్సరాలు ముందుకు వెళ్లడంలో హరీష్ రావు గొప్ప పాత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో హరీష్‌రావు జన్మదిన సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన మున్సిపాల్, గ్రామపంచాయతీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేశామన్నారు. రక్తదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పేదలకు ఆర్థిక సాయం అందించినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నో నిధులు తెచ్చిన ఘనత హరీష్‌రావుకు ఉందన్నారు. మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సి సభ్యులు దుర్గాప్రసాద్, అత్తిలి శ్రీనివాస్, గుంటుక రాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డితో పాటు పాల్గొన్నారు.






రాజమౌళి ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గజ్వేల్



మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ దవాఖానలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు ప్రజల నాయకుడని అందరి మన్ననలు పొందుతూ, మంచి గుర్తింపు తెచ్చుకున్న హరీష్ రావుకు గజ్వేల్ పట్టణ ప్రజల తరఫున, గజ్వేల్ పాలకవర్గం తరఫున హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో ముందుకు వెళుతూ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. పది సంవత్సరాల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి నిరంతరంగ శ్రమించిన నాయకుడిగా హరీష్ రావుకు పేరు ఉందన్నారు. గజ్వేల్లో కేసీఆర్ ఎమ్మెల్యే అయినప్పటికీ పూర్తి బాధ్యతలను తీసుకొని అభివృద్ధి చేసినట్లు ఆయన చెప్పారు. యువతకు స్ఫూర్తిదాతగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. నిరంతరంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అదిస్తున్న గొప్ప నాయకు డన్నారు. అలాంటి నాయకులు అరుదుగా ఉంటారని ఆయన చెప్పారు. రోజుకు 18 గంటలకు పైగా పని చేసే గొప్ప నాయకుడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, వంటేరు గోపాల్ రెడ్డి, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తుమ్మ నర్సింలు, సిద్దిపేట జిల్లా కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్, నాయకులు ప్రవీణ్, విష్ణు, కనకయ్య, సంపత్, బిక్షపతి, వెంకటేష్, వినయ్ రెడ్డి, దయానంద్, బాలేష్, షరీఫ్, మర్రి స్వామి, సాయి మహేష్, రామకృష్ణ పాల్గొన్నారు.



ఉద్యమకారులను అవమానించిన కాంగ్రెస్

- ఉత్సవాల్లో తెలంగాణ పదమే వినిపించలేదు
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ ఉద్యమకారుల్ని అవమానించిందని, ఈ ఉత్సవాల్లో తెలంగాణ పదమే వినిపించలేదని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఇది యావత్ తెలంగాణ ప్రజానీకానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావుతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశామన్నారు. అనంతరం నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక పురపాలికలోని బస్ స్టాండ్ వద్ద గులాబీ జెండాను ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఎగురవేశారు. తెలంగాణ ఉద్యమంలో దుబ్బాక నియోజకవర్గం ముందు వరసలో ఉండేదని గుర్తు చేశారు. ఎంతోమంది ఆత్మ బలిదానాలు, పోరాటాలు, జైలు జీవితాల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, తెలంగాణ తెచ్చింది ముమ్మాటికీ కేసీఆరేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పిలుపుమేరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆవిర్భావ వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి, కత్తి కార్తీకగౌడ్, కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, మనోహర్ రావు, సోలిపేట సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, నాయకులు కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, ఆస యాదగిరి, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, పల్లె రామస్వామి గౌడ్, పలువురు పాల్గొన్నారు.

మాదాసు ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు

- అనారోగ్యంతో బాధ పడుతున్న బాలునికి చేయూత

నవతెలంగాణ- గజ్వేల్



మాజీ మంత్రి హరీశ్ రావు 52వ జన్మదినం సందర్భంగా గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీశ్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం గజ్వెల్ పట్టణంలోని స్థానిక నల్లవాగు హనుమాన్ దేవాలయంలో మాజీ ఎఫ్‌డిసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా గజ్వెల్ మండలంలోని గిరిపల్లి గ్రామంలో కిడ్నీ, లివర్ ఫెయిల్యూర్ వ్యాధితో భాధపడుతున్న బాలుడు ఎంకమల్ల ప్రణీత్ చికిత్స కోసం హరీష్ రావు జన్మదినం సందర్భంగా ప్రణీత్ తండ్రి ఎంకమల్ల స్వామికి మాదాసు శ్రీనివాస్ రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా గజ్వెల్ పట్టణానికి చెందిన కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు కూడా రూ.20 వేలు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి రూ.5000 లు అందించారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మందిని అనేక ఆపదల్లో రక్షించిన హరీష్ రావు జన్మదినం సందర్భంగా ఆపదలో ఉన్న వారికి సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రణీత్ కుటుంబానికి తోడుగా నిలిచే ప్రయత్నం చేశామన్నారు. తన్నీరు హరీష్ రావు పిలిస్తే పలికే ప్రజా బాంధవుడిగా, ఆపదలో ఆదుకునే మానవతా వాదిగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమల్లో జడ్పీటిసి పంగ మల్లేశం, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, వైస్ చైర్మన్ జకి, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, బాలేష్, బాలమని, రజిత, మెట్టయ్య, మండల సీనియర్ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, పండారి రవీందర్ రావు,దయాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గొడుగు స్వామి, అరుణ భూపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, ఆంజనేయులు, మాజీ డైరెక్టర్లు భీమప్ప, కె నర్సింలు, మధుసూదన్ రెడ్డి, బాస్కర్, పోసాని రమేష్, నాయకులు శివ కుమార్, విష్ణు రెడ్డి, ఉమర్, యాదగిరి, మోహన్ బాబు, కుమార్, లాక్ష్మారెడ్డి, లింగం, కొమురయ్య, శ్రీనివాస్, మనోహర్, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, గ్రామస్తులు, కార్యకర్తలు ఉన్నారు.

యూనిఫామ్స్ తయారీని పరిశీలించిన డీఈఓ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంతో పాటు గాగీల్లపూర్ గ్రామంలో పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తయారీ కుట్టు కేంద్రాలను సోమవారం డీఈఓ శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. యూనిఫామ్స్‌ను సకాలంలో అందించాలని నిర్వాహకులకు డీఈఓ సూచించారు. ఏపీఎం నర్సయ్య, సీసీలు పాల్గొన్నారు.

ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిగా మహేష్

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారిగా పీ.మహేష్ బాధ్యతలు చేపట్టారు. హుస్నాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న మహేష్‌కు ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తు వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు చేపట్టిన మహేష్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పం గుచ్చం అందజేశారు. గత జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్‌ను ఇటీవలే రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సస్పెండ్ చేసిన విషయం విధితమే.

కోరంలేక సర్వసభ్య సమావేశం వాయిదా



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు పూర్తిస్థాయిలో రాకపోవడం తో కోరంలేక సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్టు ఎంపీడీఓ లక్ష్మప్ప సోమవారం ప్రకటించారు. గత పక్షం రోజుల క్రితమే సభ్యులకు సమాచారం అందించామని ఎంపీపీ నిర్మల అన్నారు. సమావేశానికి అయా శాఖల అధికారులు హజరయ్యారు.

హైనా దాడిలో గొర్రెలు మృతి

నవతెలంగాణ-మద్దూరు



హైనా దాడిలో గొర్రెలు మృతి చెందిన సంఘటన దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ శివారు జల్లగూడెంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు మండేపల్లి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే గొర్లను మేపుకొని వచ్చి దొడ్లోకి తోలి సోమవారం ఉదయం దొడ్డి దగ్గరికి వెళ్లి చూసేసరికి హైనా దాడిలో మూడు గొర్రెలు మృతి చెందడంతో పాటు 20 గొర్రెలపై హైనా దాడి చేసినట్లు గుర్తించినట్లు బాధితుడు తెలిపారు. గొర్రెలపై హైనా దాడి చేసిన విషయాన్ని పశువైద్యాధికారి హరికృష్ణ తెలుసుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైనా దాడిలో మూడు గొర్రెలు మృతి చెందడంతో పాటు 20 గొర్రెలపై హైనా దాడి చేసినట్లు ఆయన తెలిపారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిలు పూరి భూపతిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. భూపతి రెడ్డి 1989 నుంచి 95 వరకు రేబర్తి సర్పంచ్‌గా కొనసాగారు. అతనికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

నవ తెలంగాణ-సిద్దిపేట



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పుట్టినరోజు సందర్భంగా జనుల్ల షా దర్గాలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు బాబ్జాని, అదాబ్ మొయిజ్, అయాన్ బాబా, షౌకత్, అఫ్సర్ బలాల, రాయన్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా పనుల్లో వేగం పెంచాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న నేషనల్ హైవే పనులలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని, పనులలో వేగం పెంచాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవరం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత నేషనల్ హైవే పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యుత్ స్తంభాలు పడిపోయి, ఇండ్లు కూలిపోయే అవకాశం ఉందని అధికారులతో చర్చించారు. ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నందున. వర్షాకాలం కావున పనులపై అశ్రద్ధ చేయకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి మల్లికార్జున్, ట్రాన్స్కో ఏఈ కె శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ వల్లపు రాజు, ఆకుల వెంకన్న కోమటి సత్యనారాయణ, పున్న సది, ఐలేని శంకర్ రెడ్డి,యండి ఆయూబ్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనహృదయనేత హరీశ్ రావు

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



అనుక్షణం ప్రజల యోగక్షేమాలే తన ధ్యేయంగా పరితపిస్తూ ప్రజలే తన ఊపిరిగా బ్రతికే జనహృదయనేత తన్నీరు హరీశ్ రావు అని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు జన్మదినం సందర్భంగా సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో హరీశ్ రావును కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త కిషన్ రెడ్డి, పలువురున్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్


నవతెలంగాణ-దుబ్బాక



కార్యకర్తలే బీఆర్ఎస్ బలం, బలగమని, వారికి ఎల్లప్పుడూ అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన దుబ్బాక పురపాలిక పరిధిలో లచ్చపేట 10వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొండ బాలకృష్ణ కుటుంబానికి ప్రమాద బీమా కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం అందజేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, సోలిపేట సతీష్ రెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, నందాల శ్రీకాంత్, ఆస స్వామి, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, మలేషియా శ్రీనివాస్, పలువురున్నారు.

నంగునూర్‌లో హరీశ రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నంగునూరు



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పుట్టినరోజు వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండలం సెంటిమెంట్ కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హరీశ్ రావు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామాల్లో సైతం హరీశ్ రావు 52వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేశారు. కేక్‌ను కట్ చేసి, స్వీట్లు, పండ్లు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, సొసైటి చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, వెంకట్ రెడ్డి, మల్లయ్య, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, బద్దిపడగ కిష్టారెడ్డి, తాజా మాజీ సర్పంచులు బిక్షపతి నాయక్, పంగ కుమార్, ఎంపీటీసీలు బెదురు తిరుపతి, నంగునూరు మండలంలోని తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యార్థి విభాగం, యువజన విభాగం నాయకులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-కొండపాక



లోక్‌సభ ఎన్నికల కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కౌంటింగ్ అబ్జర్వర్ జి.నజ్మాని హరిత మినర్వా హెూటల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మను చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో గల సిరిసిల్లా, మానకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ పరిశీలనకు అబ్జర్వర్‌గా నియమితులైన ఆమెతో కౌంటింగ్ ప్రక్రియ గూర్చి జిల్లా కలెక్టర్ కాసేపు చర్చించారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేశారు.

ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉదయం వెంకటేశ్వర దేవాలయంలో, ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. భారీ ఎత్తున తయారుచేసిన కేకును హరీష్ రావు కట్ చేశారు. జన హృదయ నేత కు జన్మదినోత్సవ వేడుకకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, ప్రముఖులు రసమయి బాలకిషన్, నందిని సిదారెడ్డి, దేవి ప్రసాద్, ఫారూక్ హుస్సేన్, విరహత్ అలీ, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులతో క్యాంపు కార్యాలయం కొలహలంగా మారింది. రక్త దాన శిబిరంలో దాదాపు 50 యూనిట్ల వరకు రక్త దానం జరిగింది. పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఇతర నాయకులు మొక్కలు నాటారు.

హరీష్ రావు పేరుపై ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కొండపాక



మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కొండపాక, కుకునూరు పల్లి మండల కేంద్రంలో దేవాలయాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హరీష్ రావు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పిఎసిఎస్ వై చైర్మన్ అమరేందర్ మాట్లాడుతూ ప్రజల మనిషి అనునిత్యం ప్రజల కోసం పనిచేసే వ్యక్తి హరీష్ రావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నూనె కుమార్ యాదవ్, గోనె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కోల సద్గుణ, రవీందర్, మాజీ సర్పంచులు బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్ చారి, కనకయ్య కొండపోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ్ రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లం ఐలయ్య, కొంతం రాజు, నర్సింలు గౌడ్, కృష్ణ గౌడ్, పాల శంకర్, సంపత్ మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

మూడవ రోజు కొనసాగుతున్న యన్‌సీసీ క్యాంప్

నవతెలంగాణ-గజ్వేల్ :



గజ్వేల్ స్థానిక బాలుర హబ్‌లో సంగారెడ్డి బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యన్‌సీసీ సంయుక్త శిక్షణా శిబిరం మూడవ రోజు శిక్షణలో భాగంగా సోమవారం ఉదయం యోగాతో ప్రారంభమై కవాతు, ఆయుధ శిక్షణ, సాయంత్రం క్రీడా పోటీలను నిర్వహించినట్లు సుబేదర్ మేజర్ రామ్ హరి తెలిపారు. సిద్దిపేట రాజగోపాల్ పేట రేంజ్ వద్ద వంద మంది కాడెట్లు ఫైరింగ్ శిక్షణను పొందినట్లు యన్‌సీసీ అధికారులు నరోత్తం కుమార్ సంధ్యా రాణీలు తెలిపారు. అదేవిధంగా కాడేట్‌లకు గజ్వేల్ డాక్టర్ కంటు గౌతమితో ఆరోగ్యం పరిశుభ్రత అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స విధానంలపై అవగాహన కల్పించినట్లు క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ కెప్టెన్ డాక్టర్ భవాని తెలిపారు.

సీపీఐ సీనియర్ నాయకుడిని పరామర్శించిన చాడ

నవతెలంగాణ-కోహెడ



కోహెడ మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వేల్పుల బాలమల్లు ఇటీవల అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న బాలమల్లును, కుటుంబ సభ్యులను సోమవారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యాన్ని అందించడంతో పాటు వైద్యులతో మాట్లాడారు. ఆయన వెంట చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

మంత్రి హరీశ్ రావును కలసిన మాజీ మండలాధ్యక్షులు

నవతెలంగాణ-మర్కుక్



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును ఆయన నివాసంలో సోమ వారం సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షు లు అప్పాల ప్రవీణ్ కుమార్ కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ మాజీ మంత్రి ఇలాంటి జన్మదిన వేడుకలను మరిన్ని జరుపు కోవాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో హరీశ్‌రావు సేవలు మరువలేనివన్నారు

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధ కూలి దుర్మరణం



నవతెలంగాణ-దుబ్బాక

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధ కూలీ దుర్మరణం చెందిన ఘటన దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 10వ వార్డులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద సోమవారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే వార్డుకు చెందిన గూడూరి రంగయ్య (65) ఓ బీడీ పరిశ్రమలో కూలీగా పని చేస్తూ ఒంటరిగా జీవనం కొనసాగిస్తున్నాడు. రోజులాగే తన సైకిల్‌పై కూలికి వెళ్లి వస్తుండగా సోమవారం మధ్యాహ్నం మోడల్ స్కూల్ నుంచి దుబ్బాక వైపు అజాగ్రత్తగా, అతివేగంతో వస్తున్న గుర్తు తెలియని వాహనం రంగయ్య సైకిల్‌ను ఢీకొట్టింది. కిందపడ్డ రంగయ్యకు తల, ముఖంపై గాయాలై తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా రంగయ్యను దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రంగయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య శివకన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

పాలిసెట్‌లో రాణించిన సాత్విక్

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన వలబోజు సత్యనారాయణ, గీతాదేవిల కుమారుడు సాత్విక్ సోమవారం విడుదలైన పాలిసెట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి సత్తా చాటుకున్నాడు. ఎం బైపిసిలో 145వ ర్యాంకు. ఎంపీసీలో 266వ ర్యాంకు సాధించాడు. దీంతో స్వాత్విక్ తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు.

సాయిబాబా దేవాలయంలో దొంగల బీభత్సం



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట శిరిడి సాయిబాబా దేవాలయంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు సోమవారం తెలిపారు. ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు పగలగొట్టి తలుపులను బద్దలు కొట్టుకొని లోనికి ప్రవేశించిన దొంగ ఎలాంటి వస్తువులు, డబ్బు, వెండి, బంగారు ఆభరణాలు దోచుకోకుండానే వెళ్ళిపోయాడని వారు తెలిపారు. శ్రీ సాయిబాబా ఆశీర్వాదంతో ఎలాంటి ఆభరణాలు పోలేదని శిరిడి సాయిబాబా దేవాలయం ట్రస్ట్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, నాగరాజు, గౌలపల్లి బిక్షపతి, నారాయణ చారి, ఆంజనేయులు, నాగరాజు తెలిపారు. విషయం తెలుసుకొని ఆలయం వద్దకు వచ్చి పరిశీలించగా ఎలాంటి దేవుని వస్తువులు కానీ పోకపోవడంతో ఊపిరి పీల్చుకున్నామన్నారు. ఈ విషయమై చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ములుగు మండల నాయకులు



నవతెలంగాణ -ములుగు

మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదిన సందర్భంగా సోమవారం ములుగు మండలానికి సంబంధిం చిన పలువురు సీనియర్ నాయకులు హరీశ్‌రావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అర్జున్ గౌడ్, ఎంపీటీసీ హరిబాబు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరీశ్‌రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మెదక్

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు జన్మదిన వేడుకలు సోమవారం మెదక్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జెడ్పి ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులు కార్యకర్తలు కలసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

భానుడి భగభగ



- తారెత్తిసున్న ఎండలు
- మధ్యాహ్నం 12 గంటలకే 41 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత
- ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్న జనం

నవతెలంగాణ-కోహెడ

గత కొద్ది రోజుల నుంచి పెరుగుతున్న ఉష్ణోగ్రతకు జనం అల్లాడిపోతున్నారు. తీవ్రమైన వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వారం రోజుల నుంచి భానుడు మండిపోవడంతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే సూరీడు నిప్పులు కక్కడం ప్రారంభించడంతో ప్రజలు గడపదాటి వచ్చేందుకు జంకుతున్నారు. దీంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రహదార్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. అత్యవసర పనులు ఉంటే తప్ప జనం నీడపట్టుల నుంచి ఎండలోకి రావడం లేదు. వృద్ధులు, మహిళలు, పిల్లలు వేసవి తాపంతో మరింత ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇళ్లలో మధ్యాహ్నం ఫ్యాను గాలి నిప్పులు కక్కడంతో ప్రజలు అల్లాడుతున్నారు. వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు శీతల పానీయాలు, కొబ్బరి బోండాలు, లస్సీ తాగేందుకు మక్కువ చూపుతున్నారు. ఐస్‌క్రీమ్ పార్లర్లు, ఫ్రూట్‌జ్యూస్ షాపుల్లో వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే వడగాడ్పులు ప్రారంభం కావడంతో చాలామంది ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. సాయంత్రం 5 గంటల వరకు ఎండ తగ్గక పోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. మండే ఎండలకు తోడు గాలి రాకపోవడంతో ఉక్కపోతకు వృద్ధులు, మహిళలు, పిల్లలు అల్లాడిపోతున్నారు.

పెరిగిన విద్యుత్ వినియోగం

వేసవితాపాన్ని తట్టుకునేందుకు ఏసీలు, కూలర్‌లు, ఫ్యాన్‌ల వినియోగం ఎక్కువై విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. మరికొన్ని రోజులు ఎండతీవ్రత ఇదే మాదిరిగా ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో



విద్యుత్ వాడకం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇచ్చే 200 యూనిట్ల సబ్సిడీకి చిల్లు పడక తప్పడం లేదు.

ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి

ఎండలు మండిపోవడంతో ప్రజలు ఆందోనకు గురవుతున్నారు. ఎండ, వడగాడ్పులకు వృద్ధులు, మహిళలు, పిల్లలు బయటకు రావద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరమైతేనే ఉదయం 8 గంటలలోపు సాయంత్రం 6 తరువాత మాత్రమే ప్రయాణాలు చేయడం వల్ల వడగాడ్పుల నుంచి రక్షణ పొందవచ్చని సూచిస్తున్నారు. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు, ఎండ తీవ్రతలు, అగ్ని ప్రమాదాలు, ఉక్కపోతలు ఉంటాయి.

ఆరోగ్యరీత్యా తగు శ్రద్దలు తీసుకోవాలి

ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం, మజ్జిగా,పండ్ల రసాలు, కొబ్బరినీళ్ళు, నిమ్మరసం, రాగి జావ, ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది. కొంత ఉపశమనం లభిస్తుంది. మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు, వేపుళ్ళు, పచ్చళ్ళు, ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయాలి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడాలి. తెల్లని రంగు తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణతాపం నుంచి ఉపశమనం లభిస్తుంది, శారీరక తాపం తగ్గుతుంది.

నిమ్మరసంపై ప్రజల మక్కువ



వసంత (జ్యూస్ బండి వ్యాపారస్తురాలు)

నిమ్మరసంపై ప్రజలు ఎక్కువ ఆసక్తిని చూపిస్తుంటారు. ఎండతీవ్రత పెరిగిన కొద్ది మాకు వ్యాపారం సజావుగా సాగుతుంది. రూ.10 నుంచి 30 వరకు పలు రకాల జ్యూస్‌లను అందిస్తుంటాం. ప్రతియేడు ఆంధ్రలోని నెల్లురు ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చి సుమారు నాలుగు నెలల పాటు వ్యాపారాన్ని చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నాము.

ఐదు సంవత్సరాలుగా ఇదే వ్యాపారం చేస్తున్నా



డి.వరలక్ష్మి (జ్యూస్ బండి వ్యాపారస్తురాలు)

గత ఐదు సంవత్సరాలుగా ఇదే వ్యాపారాన్ని ఎండకాలంలో చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నాము. మిగతా రోజులలో లేబర్ పనులు చేసుకుంటూ కాలం వెల్లదీస్తుంటాం. ఆంధ్ర నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తున్నాం. మండల ప్రజలు మంచి ఆదరణను అందిస్తున్నారు.

పేరుకే ప్రత్యేక అధికారులు

- అంతా పంచాయతీ కార్యదర్శే
- ఖాళీగా గ్రామ పంచాయతీల ఖాతాలు
- గ్రామ పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు

నవతెలంగాణ-నంగునూరు

ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. దీంతో గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం కరెంట్ బిల్లులు, బోరు మరమ్మతులు, ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు సిద్దిపేట నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది. వారికి నిధులు, విధులపై స్పష్టత లేక.. రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధికారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమౌతోంది. ఉదాహరణకు నంగునూరు మండలంలో మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశానికి సైతం కొందరు ప్రత్యేక అధికారులు హాజరు కాలేదంటే పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. మరికొందరు వారివారి శాఖల పనుల్లో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ రెండు మూడు గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. మరికొంత మంది పనులు పర్యవేక్షించేందుకు వీలు లేకుండా పోయింది. కేవలం జాయింట్ సంతకాలకే పరిమితమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అంతా పంచాయతీ కార్యదర్శే చూడాల్సిన బాధ్యత ఉత్పన్నం అవుతుంది. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రత్యేక అధికారులకు డ్యూటీలు పడ్డాయి. ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయితే తప్పా గ్రామాలకు రాని పరిస్థితి నెలకొంది. ఆర్థిక పరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ పాలనను కొనసాగిస్తున్నారు. గ్రామ సిబ్బందికి నెలల కొద్దీ జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోందని, ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

సమయానికి నిధులు రాక.

15 వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్ల పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు. చాలా కాలంగా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే నిధులు ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్ను వసూళ్ల అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటెనెన్స్ తప్పా మిగులు ఏమీ ఉండడం లేదు. ఇక మాకేం సంబంధం లేదన్నట్లుగా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక పని భారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తే ఉత్సాహంగా పని చేసుకుంటామని పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు.

యూనియన్ బ్యాంక్ నూతన ఏటీఎం ప్రారంభం

- యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వికాస్
- డిప్యూటీ రీజనల్ మేనేజర్ రాఘవ్

నవతెలంగాణ-మిరుదొడ్డి



బ్యాంకు సేవలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వికాస్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ రాఘవ్‌లు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంక్ నూతన ఏటీఎంను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఏటీఎంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు యూనియన్ బ్యాంకు ద్వారా ఎన్నో ఇన్సూరెన్స్, రుణాల సౌకర్యం ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్‌పెక్టర్ పరశు రాం, మిరుదొడ్డి బ్రాంచ్ మేనేజర్ గేము నాయక్, ఎంపీడీవో నగేష్ రెడ్డి, సిబ్బంది రమేష్, ఏడుకొండలు, విశాల్, సాలయ్య, స్వామి బ్యాంకు మిత్ర రమేష్, రాజు పాల్గొన్నారు

పాఠశాల అభివృద్ధి పనులపై అశ్రద్ధ వహించవద్దు

- జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోహెడ



అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులపై అశ్రద్ధ వహించవద్దని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న త్రాగునీటి వసతి, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంఓ రంగనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ మహమూద్, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముంజ మంజుల, తదితరులు ఉన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- బ్యాంకు మేనేజర్ రవీందర్

నవతెలంగాణ-వెల్దుర్తి

సహకార సంఘం బ్యాంకు సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ రవీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో సహకార బచ్చన్ భరోసా డిపాజిట్ పథకం కరపత్రాన్ని పీఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డిలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు 10 సంవత్సరాలలోపు చిన్నారులకు భరోసా డిపాజిట్ పథకం ద్వారా డిపాజిట్ చేసుకోవచ్చని సూచించారు. తొమ్మిది సంవత్సరంలో డిపాజిట్ మొత్తాన్ని రెట్టింపు పొందవచ్చని సూచించారు. ఈ నెల 30 వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు. జిల్లా సహకార బ్యాంకు ద్వారా డిపాజిట్లపై అత్యధికంగా సీనియర్ సిటిజెన్లకు అవకాశం ఉందన్నారు. బంగారంపై అత్యధికంగా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రమేష్ చందర్ నరసింహారెడ్డి బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-కోహెడ



సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వార్డులో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫార్మసీ స్టోర్‌లో మందుల పంపిణీ రిజిష్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలుషితమైన నీరు త్రాగడం వలన వచ్చే డయేరియా, రక్త విరోచనాలు, కామెర్లు, దోమలు కుట్టడం వలన వచ్చే మలేరియా, చికిన్‌గున్యా, ఫైలేరియా, డెంగ్యూను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు, మెడిసిన్‌ను సిద్దంగా ఉంచుకోవాలని సూచించారు. ల్యాబ్‌లో సేకరించిన పరీక్షల నమూనాలను టీహబ్‌కు పంపించాలన్నారు. అలాగే పలు ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించి ఆన్లైన్ ఎంట్రీస్‌ని ఎప్పటికప్పుడు హెచ్ఐఎమ్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో ప్రభలే అంటూ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మానసిక రుగ్మతలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పించేందుకు టెలిమానస్‌తో ప్రజలకు సేవలు అందించాలని, సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారిణి నిమ్రాతరుణమ్, కిరణ్‌కుమారి, సీహెచ్‌వో శబ్బప్రకాష్, తదితరులు ఉన్నారు.

పాఠశాలల ప్రారంభంలోపు పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-కొండపాక





పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులు, విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ (బాలుర, బాలికల) ఉన్నత పాఠశాల పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో భవనాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర వసతులు సౌకర్యవంతంగా ఉంటేనే విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెడతారని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మెజర్, మైనర్ రిపేర్లను చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులతో పాటు అదనంగా ఇంకా ఏమైనా మైనర్ వర్క్స్ పెండింగ్లో ఉంటే అనుమతి తీసుకొని చేపట్టాలన్నారు. బాలర ఉన్నత పాఠశాల భవనం ముందు భాగంలో భవనం పెచ్చులుడుతున్న విషయాన్ని గమనించగా అది పూర్తిగా డిమాలిష్ చేసి దాని స్థానంలో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బడిబాట కార్యక్రమం గురించి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం కొండపాక మండల కేంద్ర పరిధిలోని రాజీవ్ రాహదారి పక్కనే గల మహిళా సమైక్య భవనంలో ఏర్పాటుచేసిన స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్‌హెచ్‌జి మహిళలతో మాట్లాడారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేలా వేగంగా ఏకరూప దుస్తుల కుట్టడం పూర్తి చేయాలని మహిళా సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తిరుపతి రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.